క్లుప్తంగా

కాకినాడ వెళ్లి పింఛన్ అందజేత



గంగినేని వెంగమ్మకు పింఛన్ అందజేస్తున్న వలంటీరు సురేష్

ఆత్మకూరురూరల్ (మర్రిపాడు): మర్రిపాడుకు చెందిన గంగినేని వెంగమ్మ అనే వృద్ధురాలు అనారోగ్యంతో కాకినాడలో ఉన్న నేపథ్యంలో గ్రామ వలంటీరు సురేష్ మంగళవారం తన సొంత ఖర్చులతో అక్కడికి వెళ్లి పింఛన్ అందజేశారు. దూర ప్రాంతంలో ఉన్నప్పటికీ అక్కడి వరకు వెళ్లి వృద్ధురాలికి పింఛన్ అందజేసిన వలంటీరు సురేష్ సేవా నిరతిని పలువురు ప్రశంసించారు.

పిచ్చికుక్క స్వైరవిహారం

• పది మందికి గాయాలు

ఆత్మకూరురూరల్(మర్రిపాడు): మర్రిపాడు మండలం పొంగూరులో మంగళవారం రాత్రి ఓ పిచ్చికుక్క స్వైరవిహారం చేసింది. పిచ్చికుక్కదాడిలో గ్రామానికి చెందిన రాపూరు సుబ్బరాయుడు, శేఖర్‌రెడ్డి, దున్నూతల హజరత్ రెడ్డి, పొంగూరు శేషయ్య తదితరులు గాయపడ్డారు. ఓ ఆవును కూడా గాయపరిచింది. స్థానికులు కర్రలు, రాళ్లతో తరుముకోవడంతో బీసీ కాలనీలోకి వెళ్లి మరో ఇద్దరిని గాయపరిచింది. దీంతో స్థానిక వలంటీర్ నిప్పట్లపల్లి అనిల్ స్థానికుల సహాయంతో కర్రలు, రాళ్లతో కొట్టి హతమార్చారు.

ఈ-క్రాప్ బుకింగ్ పరిశీలన



పరిశీలిస్తున్న కావలి ఏడీఏ నాగరాజు

అల్లూరు: మండలంలోని నార్త్‌మోపూర్ రైతు భరోసా కేంద్రాన్ని మంగళవారం కావలి ఏడీఏ నాగరాజు పరిశీలించారు. ఈ-క్రాప్ బుకింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులతో ఈ-కేవైసీ తప్పనిసరిగా చేయించాలన్నారు. ఈ-క్రాప్ బుకింగ్‌లో ఎటువంటి అవకతవకలు జరిగినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. 100 శాతం పూర్తిగా నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎ.అశోక్, వీఏఏ దీపిక పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటుపుస్తకాల పంపిణీ

వరికుంటపాడు: వరికుంటపాడు జెడ్పీ ఉన్నత పాఠశాల, ఎలిమెంటరీ పాఠశాలల్లోని 280 మంది విద్యార్థిని విద్యార్థులకు మంగళవారం సనాతన ఫౌండేషన్ జిల్లా ఇన్‌చార్జి పి.నారాయణరావు అందించిన నోటు పుస్తకాలను ఎంఈఓ షావుద్దీన్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానికులు వెంకటమోహన్, మహేష్, బి.శివారెడ్డి, ఎస్.మధుక్రిష్ణ, వై.సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పోలేరమ్మ ఆలయంలో కుంకుమార్చన

సంగం: మండలంలోని అన్నారెడ్డిపాళెంలోని పోలేరమ్మ ఆలయంలో శ్రావణ మంగళవారం సందర్భంగా కుంకుమార్చన వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని పరిమళ పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



కుంకుమార్చన నిర్వహిస్తున్న మహిళలు

అల్లూరు: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన మండలంలోని చెర్లోసంఘం గ్రామానికి చెందిన జిలుముడి కామాక్షమ్మ కుటుంబానికి మంగళవారం రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఐటీడీఏ పీఓ డాక్టర్ మందారాణి ఆదేశాల మేరకు జాతీయ గిరిజన సమాఖ్య నెల్లూరు జిల్లా చైర్మన్ దాసరి పోలయ్య మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, సరుకులు అందించారు. కార్యక్రమంలో ఐటీడీఏ ఎఫ్ఓఆర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

పేదలకు వస్త్రాల పంపిణీ

కావలి: పట్టణంలోని పెద్ద చెరువు వద్ద ఉన్న ఏటూరి రామిరెడ్డి తోటలో మంగళవారం పేదలకు చాటకొండ వెంకట సుబ్రహ్మణ్యం దంపతులు తమ కుమారుడి జ్ఞాపకార్థం వస్త్రాలు పంపిణీ చేశారు. ఏటూరి రామిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఏటూరి రామిరెడ్డి, గుడ్లూరు ప్రకాశరావు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై జాగ్రత్త

వరికుంటపాడు: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా క్షేత్రస్థాయిలో ఆశ, ఆరోగ్య కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసరు, పబ్లిక్ హెల్త్‌నర్స్ రాజశేఖరరాజు, సుశీలమ్మ తెలిపారు. మంగళవారం ఆశాడే నిర్వహించారు. ప్రభుత్వ వైద్యశాల్లో చేసే కాన్పులపై అవగాహన కల్పించి కాన్పుల శాతం పెంచాలన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతం

• ఆర్డీఓ సాధు కరుణకుమారి
• గురు పూజోత్సవంలో ఉపాధ్యాయులకు సన్మానం



ఆత్మకూరు: మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయినిని సన్మానిస్తున్న దృశ్యం



ఏఎస్‌పేట: సీనియర్ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

ఆత్మకూరు: ఉపాధ్యాయ ఎంతో ఉన్నతమైందని, గౌరవ ప్రదమైందని భావిభారత పౌరులను తీర్చిదిద్దే ఉపాధ్యాయులు విలువలతో కూడిన విద్యను అందించాలని ఆత్మకూరు ఆర్డీఓ సాధు కరుణకుమారి అన్నారు. ఎంఈఓ షేక్ నజీర్‌బాషా ఆధ్వర్యంలో మంగళవారం గురుపూజోత్సవం నిర్వహించారు. తొలుత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను ఆర్డీఓ సన్మానించి ప్రశంసాపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్, ఎంఈఓ-2 చలపతి, వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

• ఆత్మకూరు మున్సిపాలిటీలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సమీపంలోని ఆదిఆంధ్ర ప్రాథమిక పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించారు. ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో గురుపూజోత్సవాన్ని వేడుకగా నిర్వహించారు. విద్యార్థినులు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల ఉపాధ్యాయులు బి శ్రీనివాసులు, కె జనార్దన్‌రెడ్డిలను ఘనంగా సన్మానించారు. జ్ఞాపికలు అందజేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురుపూజోత్సవాన్ని ఇన్‌చార్జి హెచ్‌ఎం పుల్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధుసూదన్‌శర్మ, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

అనుమసముద్రంపేట: స్థానిక కస్తూర్బాగాంధీ పాఠశాలలో గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయులు బీ శ్రీలక్ష్మమ్మ, సరోజ, లావణ్య, ప్రభావతిలను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంగం: స్థానిక వెలుగు కార్యాలయంలో మంగళవారం ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఎంఈఓ జానకిరాం ఆధ్వర్యంలో తొలుత సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి జెడ్పీటీసీ సభ్యురాలు రావుల లక్ష్మి, తహసీల్దారు నాగరాజు, వైఎస్సార్‌సీపీ నేత కంటాబత్తిన రఘునాథ్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన ఉపాధ్యాయులను సన్మానించారు. సంగం జెడ్పీ హైస్కూల్లో హెచ్‌ఎం బుజ్జయ్య ఉపాధ్యాయ దినో త్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఉపాధ్యాయులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల స్థాయిలో ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులను ఉపాధ్యాయేతర సిబ్బందిని ఘనంగా సన్మానించారు.

ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

కావలి: పట్టణంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 15 మందిని సన్మానించారు. కావలి ఎంపీపీ ఆలూరి కొండమ్మ, ఎంపీడీఓ కృష్ణమోహన్, ఎంఈఓలు బి గోవిందయ్య, సీహెచ్ వెంకటసుబ్బయ్య, ఉపాధ్యాయ సంఘం నాయకులు ఎం.సుదర్శనం, రఘునాథ్‌రెడ్డి, ఎం.ఆనంద్, జి.వేణుగోపాల్, శివప్రసాద్, కె.మధుసూదన్ రావు, సురేష్, మధుసూదన్, శివకృష్ణ, పాశం శ్రీను,రత్నం, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'భవిత'లో గురుపూజోత్సవం

స్థానిక తుమ్మలపెంట రోడ్డులోని భవిత పాఠశాల ఉపాధ్యాయినులు కె.మమత, ఎం లక్ష్మీలను ఘనంగా సత్కరించారు. డాక్టర్ కూరపాటి మాధవరెడ్డి, ఆర్టీసీ డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు, సక్షం సంస్థ నిర్వాహకులు మంగళగిరి వేణుగోపాలరావు, నాగమణి, రెడ్‌క్రాస్ కావలిశాఖ చైర్మన్ డి రవిప్రకాష్, జలదంకి మండలశాఖ చైర్మన్ వి శ్రీనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

రక్తదానం

మహోపాధ్యాయ సర్వేపల్లి రాధాకష్ణన్ జయంతి సందర్భంగా సదరన్ ఇండిపెండెంట్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ రక్తకేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 25మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఎస్ఐఎస్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ షాహెజ్, నాయకులు వికాస్‌రెడ్డి, సిద్ధార్థ, మానుష్ కుమార్, అలి, వాజీద్ షాజీ, రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అలరించిన నృత్యాలు

కావలి పట్టణంలోని కళుగోళమ్మపేటలో ఉన్న మున్సిపల్ హైస్కూల్లో విద్యార్థినులు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. సర్వేపల్లి రాధాకృష్ణన్ వేషధారణలో విద్యార్థినులు చేసిన అభినయం, దేశభక్తి గేయాలకు చిన్నారులు చేసిన అభినయాలు ఆకట్టుకున్నాయి. ప్రధానోపాధ్యాయిని ఆధ్వర్యంలో ఉపాధ్యాయినులను విద్యార్థులు సత్కరించారు.

ఉపాధ్యాయులది పవిత్రమైన వృత్తి

ఉదయగిరి: సమాజంలో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని ఎంఈఓ తోట శ్రీనివాసులు అన్నారు. ఆయన మంగళవారం స్థానిక స్త్రీశక్తి భవనంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 15 మంది ఉపాధ్యాయులకు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు గాజుల తాజుద్దీన్, సర్పంచ్ పాములూరి సామ్రాజ్యం, ఎంపీటీసీ పెద మస్తానీ, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు షేక్.దస్తగిరి అహ్మద్, వైస్ ఎంపీపీ మట్ల శాంతి, నాయకుడు లక్ష్మయ్య పాల్గొన్నారు.

కలిగిరి: మండల విద్యావనరుల కేంద్రంలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులను ఎంఈఓ సురేష్ ఘనంగా సత్కరించారు.

వరికుంటపాడు: స్థానిక స్త్రీశక్తి భవనంలో మంగళవారం గురుపూజోత్సవాన్ని ఎంఈఓ షావుద్దీన్ ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 15 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

ఘనంగా గురుపూజోత్సవం

ఆత్మకూరురూరల్(మర్రిపాడు): ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురుపూజోత్సవం పేరుతో మర్రిపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంఈఓ ధనలక్ష్మి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న నూనె రామసుబ్బయ్య, మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన మస్తానయ్య, సుబ్బారావు, సుబ్బయ్య, సుధాకర్, రఫీ, సరస్వతీ, చాంద్‌బేగం, సురేష్, తిరుపతమ్మ, మహబూబ్‌బాషా, కస్తూరయ్య, హనుమంతరాజు, శ్రీనివాసులురెడ్డి, వెంకటరమణయ్య, విజయారెడ్డి, చిన్నపరెడ్డి, శ్రీనివాసులు, కళ్యాణి, పి.శ్రీనివాసులు తదితరులను ప్రశంసా పత్రాలు, శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పద్మలత, ఎంఆర్‌జీ రాజేంద్రకుమార్, మండలంలోని పలు పాఠశాలల ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

చేజర్ల: చేజర్లలో ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన మండలంలో 10 మంది హైస్కూల్, ఐదుగురు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను సన్మానించారు. ఎంఈఓ కళాధర్, ఎంఈఓ-2 మస్తానయ్య, ఏఓ విజయలలిత, సర్పంచ్ ఆవుల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

• అనంతసాగరంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఐదుగురు ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ సన్మానించారు. ఈ కార్యక్రమలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి బిజివేముల ఓబుల్ రెడ్డి, వైస్ ఎంపీపీ పి శ్రీనివాసులు, శాప్ డైరెక్టర్ కాలువ నర్సింహులు, ఎంఈఓలు బాలకృష్ణారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, తహసీల్దార్ ప్రదీప్, ఎంపీడీఓ మధుసూదన్‌రావు, సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే ప్రశంసలు

ఆత్మకూరు: ఆత్మకూరు నియోజకవర్గం నుంచి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి మంగళవారం అభినందనలు తెలిపారు. స్కూల్ అసిస్టెంట్ల విభాగంలో ఏఎస్‌పేట బాలికా విద్యాలయం నుంచి అవార్డు అందుకున్న కె.మాలిని అనంతసాగరం జెడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఎం సుబ్బారెడ్డి, కేవీఆర్ మూర్తి, సంగం మండలం రాళ్లచెలిక ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయుడు షేక్ అహమ్మద్‌బాషా, దువ్వూరు జెడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు టి.మోహన్, మర్రిపాడు మండలం సింగనపల్లి ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయుడు ఎస్.సుబ్బరామయ్య, ఎస్జీటీ విభాగంలో మంచాలపల్లి ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయుడు షేక్ మస్తాన్, వెన్నవాడ ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయుడు కె రవీంద్రకుమార్, పేరారెడ్డిపల్లి పాఠశాల ఉపాధ్యాయుడు ఎం జయరాములు, చేజర్ల మండల ఏటూరు ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయుడు ఎస్.రమణయ్య, అనంతసాగరం ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయుడు తిరుపతి రెడ్డి, వెంగంపల్లి ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయుడు సీహెచ్ శ్రీనివాసులు రెడ్డి, పీజీటీ విభాగంలో పట్టణంలోని ఏపీఆర్ఎస్ బాలికల పాఠశాల ఉపాధ్యాయుడు షేక్ నూహిన్ సిరాజ్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.



కావలి: జెడ్పీ ఉన్నత పాఠశాలలో సన్మాన గ్రహీతలైన ఉపాధ్యాయులు



ఆత్మకూరు: ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం



ఉత్తమ ఉపాధ్యాయుని సన్మానిస్తున్న ఎంఈఓ మస్తాన్‌వలి



మర్రిపాడు మండలం ఉత్తమ ఉపాధ్యాయిలను ఘనంగా సత్కరించిన దృశ్యం



చేజర్లలో ఉత్తమ ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న ఎంపీపీ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి



అనంతసాగరం మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులతో ఎంపీపీ, అధికారులు



సంగం: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న జెడ్పీటీసీ, తహసీల్దారు తదితరులు

ఎన్నికల కమిషన్‌కు లోబడి పనిచేయాలి

• ఈఆర్వో జి.సువర్ణమ్మ



సిబ్బందితో సమీక్షిస్తున్న ఆర్‌ఓ సువర్ణమ్మ

ఉదయగిరి: ఉదయగిరి నియోజకవర్గంలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఏఈఆర్‌ఓలు, బీఎల్‌ఓలు, ఎలక్షన్ డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఎన్నికల కమిషన్‌కు లోబడి పని చేయాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి జి.సువర్ణమ్మ అన్నారు. ఆమె మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్లు, బీఎల్వోలు, ఆపరేటర్లు, రాజకీయ పార్టీల నాయకులతో సమీక్షించారు. సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. పక్కా ఓటర్ల జాబితా తయారీకి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఏఈఆర్‌ఓలు, బీఎల్వోలు ఓట్ల తొలగింపుల విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఓటును తొలగించాలంటే తగిన ధ్రువపత్రాలు ఉండాలన్నారు. తొలగించిన ఓట్లను జిల్లా స్థాయి అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ చేపడతారన్నారు. బీఎల్వోలు డెత్, శాశ్వత వలస ఓట్లు, డబుల్ ఎంట్రీలు, ఓట్ల తొలగింపు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఒకే కుటుంబంలోని ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఉదయగిరి ఏఈఆర్‌ఓ జగదీష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

డ్వామా పీడీ ఉపాధి పనుల తనిఖీ



కరటంపాడులో ఉపాధి పథకం నిర్మాణాలను పరిశీలిస్తున్న డ్వామాపీడీ వెంకట్రావు

ఆత్మకూరురూరల్: మండలంలోని కరటంపాడులో జరుగుతున్న ఉపాధి హామీ పనులను డ్వామా పీడీ వెంకట్రావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామ పొలాల్లో నిర్మిస్తున్న మట్టి రోడ్డు, సచివాలయం పరిధిలో నిర్మిస్తున్న పలు నిర్మాణాలు పరిశీలించారు. ఉపాధి కూలీలతో మాట్లాడుతూ పని ప్రదేశం వద్ద ప్రతి రోజు కనీసం 4 గంటలు పని చేసి సగటున రూ.272 వేతనం గిట్టుబాటు అయ్యేలా పనిచేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా వంద రోజుల పనిదినాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం 4 వారాల పాటు చేసిన పనులకు కూలి నగదు మంజూరైందని, మరో 4 రోజుల్లో 6 వారాల పాటు పని చేసిన కూలీల వేతనాలు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామన్నారు. కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్ డీఈ వేణుగోపాల్, ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్, ఏపీఓ శిరీషారెడ్డి, ఈసీ జానకీ, టీఏ రవితేజ, వినోద్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

• ట్రైనీ కలెక్టర్ సంజన సిన్హా



మాట్లాడుతున్న ట్రైనీ కలెక్టర్ సంజనా సిన్హా

ఆత్మకూరురూరల్ (మర్రిపాడు): మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తెలియజేసిన సమస్యలపై ఉన్నతాధికారులకు నివేదికలు పంపి పరిష్కారానికి కృషి చేస్తానని ట్రైనీ కలెక్టర్, మర్రిపాడు తహసీల్దారు సంజనా సిన్హా తెలిపారు. ఎంపీపీ గంగవరపు లక్ష్మీదేవి అధ్యక్షతన మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఆమె మాట్లాడుతూ సమావేశంలో పలువురు సభ్యులు సూచించిన సమస్యలను శాఖల వారీగా సంబంధిత అధికారులకు పంపి పరిష్కరిస్తామన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు మల్లు సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి సహకారంతో పలు గ్రామాలకు తాగునీటి పథకాలు అందించామన్నారు. మరికొన్ని గ్రామాలకు జెడ్పీ నిధులతో సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలువలు మంజూరు చేయించామన్నారు. మరిన్ని నిధులు సాధించి మండలాభివృద్ధికి పాటు పడతామన్నారు. పంచాయతీరాజ్, హౌసింగ్, ట్రాన్స్‌కో, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు రామయ్య, రవికుమార్, రామచంద్రయ్య, రవితేజ తమ శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలను సమావేశంలో వివరించారు. సమావేశాల్లో చేసిన తీర్మానాలను కచ్చితంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఏపిలగుంట ఎంపీటీసీ సభ్యులు నాయుడు హజరత్‌రెడ్డి తదితరులు కోరారు. కార్యక్రమంలో భీమవరం సొసైటీ చైర్మన్ సోమల మాధవ రెడ్డి, ఎంపీడీఓ మస్తాన్‌ఖాన్, వ్యవసాయ అధికారి రామ్మోహన్, వెలుగు ఏపీఎం బుజ్జమ్మ, వైద్యాధికారి డాక్టర్ కల్పన, పలు గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

జెడ్పీ సీఈఓ తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న జెడ్పీ సీఈఓ

ఆత్మకూరురూరల్: మండలంలోని వాశిలి సచివాలయాన్ని జెడ్పీ సీఈఓ చిరంజీవి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంపై ప్రజల్లో బలమైన నమ్మకం ఏర్పడిందని ప్రతి సచివాలయంలోనూ మధ్యాహ్నం 3 గంటల నుంచి తప్పకుండా అమలు చేయాలన్నారు.

• **అనుమసముద్రంపేట:** ఏఎస్‌పేట, అనుమసముద్రం సచివాలయాలను జెడ్పీ సీఈఓ బీ చిరంజీవి మంగళవారం తనిఖీ చేశారు. సచివాలయాల్లోని పలు రికార్డును పరిశీలించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సచివాలయానికి వచ్చిన గిరిజన మహిళలతో ఆయన మాట్లాడారు. అర్జీలు ఇచ్చేందుకు వచ్చిన వారితో పనులు ఎలా జరుగుతున్నాయి, సమస్యలు పరిష్కారమవుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీడీఓ భాస్కర్, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

సజావుగా రీ సర్వే

చేజర్ల: మండలంలోని గొల్లపల్లి రెవెన్యూ పరిధిలో భూముల రీసర్వే సజావుగానే నిర్వహించారని ఆ గ్రామ సర్పంచ్ వెండిపల్లి జయంతి తెలిపారు. మంగళవారం ఆమె చేజర్లలో మాట్లాడుతూ జిల్లాలో చేజర్ల మండలంలోని గొల్లపల్లిలో భూముల రీసర్వే మొట్ట మొదట జరిగిందన్నారు. గ్రామస్తులకు, భూ సంబంధిత రైతులకు ఎలాంటి అన్యాయం జరగలేదన్నారు. రీసర్వే అనంతరం పొలాల్లో సర్వే రాళ్లను నాటారని తెలిపారు. గ్రామంలో జరిగిన సర్వేపై మంగళవారం ఈనాడులో తప్పుడు కథనాన్ని ప్రచరించిందన్నారు. ఇది పూర్తిగా అవాస్తవమని వార్తలు రాసే సమయంలో నిజనిజాలు తెలుసుకోవాలని హితవు పలికారు.

ఎన్నికల ప్రక్రియ బాధ్యతగా చేయాలి

• కలెక్టర్ ఎం హరినారాయణన్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హరినారాయణన్

కావలి: ఎన్నికల ప్రక్రియలో పర్యవేక్షణాధికారులు, ఏఈఆర్వోలు భాగస్వాములై బాధ్యతగా పని చేయాలని కలెక్టర్ ఎం.హరినారాయణన్ అన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో కావలి నియోజకవర్గంలోని ఏఈ ఆర్వోలు, పర్యవేక్షణాధికారులతో ఓటర్ల జాబితాకు సంబంధించి ఫారంలు సక్రమంగా డిస్పోస్ చేయడం, పోలింగ్ స్టేషన్ల వారీగా రేషనలైజేషన్ తదితర అంశాలపై ఆర్డీఓ శీనానాయక్‌తో కలిసి సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్ల, ఓటర్ల జాబితా హేతుబద్ధీకరణ సక్రమంగా, పకడ్బందీగా చేయాలని సూచించారు. ఫారం- 6,7,8లో వచ్చిన క్లెయిమ్స్ అన్ని ఎన్నికల కమిషన్ నిబంధనలను పాటిస్తూ పరిష్కరించాలన్నారు. నిబంధనల ప్రకారం చేయకపోతే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. బీఎల్‌ఓల నుంచి ఆర్వోల వరకు ప్రతి ఒక్కరూ ఎవరి బాధ్యతలు వారు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఓటర్లు ఓటు ఎక్కడుందో తెలియక ఇబ్బంది పడకుండా ఒకే ఇంట్లోని, ఒకే వీధిలో ఉండే వారి ఓట్లు ఒకే పోలింగ్ స్టేషన్లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. క్లెయిమ్స్, రేషనలైజేషన్ ప్రక్రియ అంతా రాబోయే ఒక నెలలోగా పూర్తి చేయాలన్నారు. 1350 పైగా ఓటర్లు ఉంటే రెండో పోలింగ్ స్టేషన్ కోసం ప్రతిపాదనలు పంపాలన్నారు. పాత పోలింగ్ స్టేషన్ అనుకూలంగా లేకపోతే కొత్త పోలింగ్ స్టేషన్ ఎంపిక చేయాలన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని తహసీల్దార్లు, పర్యవేక్షణాధికారులు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, మున్సిపల్ కమిషనర్ కిరణ్ పాల్గొన్నారు.

నూతన ఆస్పత్రి నిర్మాణం కోసం

అనంతరం కావలి ఏరియా ప్రభుత్వ వైద్యశాల ఏర్పాటు కోసం అనువైన స్థలాలను రుద్రకోట పాలిటెక్నిక్ కళాశాల, ముసునూరు సమీపంలోని టోల్‌ప్లాజా వద్ద స్థలాలను కలెక్టర్ పరిశీలించారు. పాలిటెక్నిక్ కళాశాల వద్ద సాధ్యపడదని అధికారులు అభిప్రాయపడ్డారు. ఆర్డీఓ శీనానాయక్, తహసీల్దార్ మాధవరెడ్డి స్థలాల వివరాలను కలెక్టర్‌కు వివరించారు.

వైద్యశాలను తనిఖీ చేసిన డీసీహెచ్‌ఎస్



వైద్యశాలలో రోగులను పరామర్శిస్తున్న డీసీహెచ్‌ఎస్ రమేష్‌నాథ్

ఉదయగిరి: ఉదయగిరి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం అర్ధరాత్రి డీసీహెచ్‌ఎస్ రమేష్ నాథ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన వైద్యశాలలో పలు రికార్డులు పరిశీలించారు. చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి అక్కడ అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మందుల గది, రికార్డు గదిని పరిశీలించి సిబ్బందికి సూచనలందించారు. ఆయన మాట్లాడుతూ సిబ్బంది రోగులకు మెరుగైన వైద్య సేవలందిస్తూ మంచి పేరు తేవాలన్నారు. బాధ్యతగా పని చేయాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఆయన వెంట వైద్యాధికారి ఠాగూర్ ఉన్నారు.

ఉపాధి హామీ పనుల్లో పారదర్శకత అవసరం



ఉపాధి హామీ సామాజిక తనిఖీ రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు

ఆత్మకూరురూరల్ (మర్రిపాడు): ఉపాధి పనులను పారదర్శకంగా చేయడంతో పాటు రికార్డు చేయడం కూడా ముఖ్యమని డ్వామా అడిషనల్ పీడీ సుజాత తెలిపారు. మర్రిపాడు మండలంలోని 24 పంచాయతీల్లో జరిగిన ఉపాధి పనులపై మంగళవారంఆ సామాజిక తనిఖీ బహిరంగ సభ నిర్వహించారు. ప్రతి పంచాయతీ నుంచి చేసిన పనులకు సంబంధించి రికార్డుల నిర్వహణ, పనులు జరిగిన తీరు, తదితర అంశాలపై సుదీర్ఘంగా పరిశీలించారు. అన్ని పంచాయతీలకు సంబంధించి రూ.15,624 రికవరీ చేయాలని సామాజిక తనిఖీ బృందం సిఫార్సు చేయగా, రూ.7 వేలు జమ అయ్యాయన్నారు. ప్రభుత్వం ద్వారా అమలవుతున్న పనులు అన్నీ పారదర్శకంగా జవాబుదారీ తనంతో జరిగాయన్నారు. కార్యక్రమంలో డీవీఓ సురేష్, క్వాలిటీ కంట్రోల్ అధికారి వేణుగోపాల్, అంబుడ్స్‌మన్ వెంకటరెడ్డి, ఏపీడీ శంకర్‌నారాయణ, ఇన్‌చార్జి ఎంపీడీఓ మస్తాన్‌ఖాన్, ఎస్ఆర్‌పీ గోవర్ధన్, ఏపీఓ సునీల్, వీసీలు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, తదితరులు పాల్గొన్నారు.